షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

1St Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 189 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 03 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 189 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 03 June 2025 PAGES : 8 PRICE : 3/-


## భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి పీయూష్ గోయల్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 02)

ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై అగ్రరాజ్యానికి, భారత్‌కు మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర



మోదీ చర్చల్లో పాల్గొన్న సమయంలోనూ మాట్లాడుకున్నారన్నారు. వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయన్నారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయని వెల్లడించారు.

ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని గోయల్ తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు. ఈవిషయంపై భారత వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో వాషింగ్టన్‌లో అధికారులతో ప్రతిపాదిత ఒప్పందంపై చర్చలు జరిపారని గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు.ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్-భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులు, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్నిరకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థ -మిగతా 2లో

## మంత్రి నాదెండ్లకు అభినందనలు తెలిపిన మంత్రి నారా లోకేశ్

- చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టిన నాదెండ్లకు లోకేశ్ అభినందనలు
- వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ అందిస్తామన్న మంత్రి లోకేశ్

-మిగతా 2లో



## ముస్లిం ఓట్ల కోసమే సిందూర్‌పై మమత వ్యతిరేకత

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 02)

కోల్‌కతా: ముస్లిం ఓటుబ్యాంకును సంతృప్తిపరచడానికే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాలను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. బెంగాల్‌లోని ముర్శిదాబాద్‌లో మతపరమైన అల్లర్లు రాష్ట్ర ప్రాయోజితమని, తృణమూల్ -మిగతా 2లో



# జూన్ 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

- ఏపీలో కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమం
- సీఎం చంద్రబాబు సమీక్ష
- కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు
- ప్రస్తుతం 30.5 శాతంగా ఉన్న పచ్చదనాన్ని ఏటా 1.5 శాతం పెంచాలని లక్ష్యం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించాలని నిర్దేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)

రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. "గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం," అని ముఖ్యమంత్రి అన్నారు. -మిగతా 2లో

## 4వ తేదీన 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం మల్లాది విష్ణు

ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్న విష్ణు
టీడీపీకి ఓటు వేసి ప్రజలు మోసపోయారని వ్యాఖ్య
రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని విమర్శ



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)

రాష్ట్రంలో రౌడీలు, పోలీసుల రాజ్యమే నడుస్తోందని వైసీపీ నేత మల్లాది విష్ణు అన్నారు. అమ్మకు వందనం, ఉచిత బస్సు అంటూ ప్రజ లను మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని... అందుకే ఈనెల 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకర్గంలోని వైసీపీ కార్యాలయంలో 'వెన్నుపోటు దినం' పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టీడీపీకి ఓటు వేసి ప్రజలు మోసపోయారని విష్ణు అన్నారు. ఆస్తిపన్ను, కరెంట్ ఛార్జీలను పెంచిందని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే గ్రామ సచివాలయాలను నిర్వీర్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు కావడం లేదని చెప్పారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నారని విమర్శించారు.

## చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్టానికి ఉపయోగపడిందేమీ లేదు - జగన్ విమర్శలు

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు
తమ ఐదేళ్ల అప్పులో 44% కూటమి ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే చేసిందని ఆరోపణ
కాగ్, ఎంఓఎస్‌పీఐ గణాంకాలను ఉటంకిస్తూ ఆర్థిక నిర్వహణ వైఫల్యాలపై ధ్వజం
ఆర్థిక లోటు, రెవెన్యూ లోటు విపరీతంగా పెరిగాయని ఆందోళన



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు తన దశాబ్దాల అనుభవం, పాలనాదక్షత గురించి గొప్పలు చెప్పుకుంటారని, కానీ ఆ అనుభవం రాష్ట్రానికి -మిగతా 2లో

## భాజపా పూర్తి కంట్రోల్‌లో అన్నాడీఎంకే: సీఎం స్టాలిన్ ధ్వజం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)

వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార డీఎంకే ప్రచార శంఖారావాన్ని పూరించింది. మదురైలో నిర్వహించిన డీఎంకే జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్(%ఖచ ఐశిబిజిరిదీ%) ఎన్నికల ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు. వచ్చే రెండు మాసాల్లో డీఎంకే సభ్యులు కనీసం 30శాతం మేర ఓటర్లను ఎన్‌రోల్ చేయించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. భాజపాతో మళ్లీ పొత్తు -మిగతా 2లో



## సైన్యంలో మత విశ్వాసాల కంటే కమాండింగ్ అధికారి ఆదేశాలే శిరోధార్యం

క్రిస్టియన్ సైనిక అధికారి తొలగింపును సమర్థించిన ఢిల్లీ హైకోర్టు
రెజిమెంట్ మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం సరికాదని వ్యాఖ్య
సైన్యంలో క్రమశిక్షణకు కొన్ని భక్తిపరమైన కార్యక్రమాలు తప్పనిసరన్న ధర్మాసనం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 02)

రెజిమెంట్‌లో నిర్వహించే మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నిరాకరించిన క్రైస్తవ సైనిక అధికారిని విధుల్లోంచి తొలగించడం సరైందేనని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. సైన్యంలో వ్యక్తిగత మత విశ్వాసాల కంటే కమాండింగ్ అధికారి ఆదేశాలే శిరోధార్యమని స్పష్టంచేసింది. ఈ కేసులో పిటిషనర్ శామ్యూల్ కమలేశన్ భారత సైన్యంలో 2017 లెఫ్టినెంట్ హోదాలో క్యావ్లరీ రెజిమెంట్‌లో ప్రవేశించారు. -మిగతా 2లో



## పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కేంద్ర ముందు ఉంచనున్న రాష్ట్ర ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)

పోలవరం-బనకచర్ల నీటి తరలింపు ప్రాజెక్టును పట్టాలెక్కించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచనుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. సుమారు రూ. 81 వేల కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు వివరాలను, దాని ద్వారా రైతులు మరియు ప్రజలకు చేకూరే -మిగతా 2లో



# జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

- జగన్ ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్
- ఉర్సా కంపెనీకి చట్ట ప్రకారమే భూములు కేటాయించామని వెల్లడి
- ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని లోకేశ్ సవాల్
- తప్పు అని తేలితే జగన్ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఈనో వాడండి... కాస్త రిలీఫ్ వస్తుంది అంటూ ఎద్దేవా

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)

విశాఖలో ఉర్సా కంపెనీకి భూ కేటాయింపులపై వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఒకవేళ ఆ ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని లోకేశ్ బహిరంగ సవాల్ విసిరారు. ఆరోపణలు చేయడం, ఆ తర్వాత వాటి నుంచి తప్పించుకోవడం జగన్ రెడ్డికి కొత్తేమీ కాదని ఆయన విమర్శించారు.

ఈ మేరకు మంత్రి లోకేశ్ ఓ ప్రకటన చేశారు. "ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారంటూ మీరు (జగన్ రెడ్డి) తీవ్ర ఆరోపణలు చేశారు. నేను స్పష్టంగా -మిగతా 2లో



## మొదటిపేజీ తరువాయి

## మంత్రి నాదెండ్లకు అభినందనలు తెలిపిన మంత్రి నారా లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)

నిన్నటి నుంచి ఏపీ వ్యాప్తంగా చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు కోరుకున్న విధంగా చౌకధరల దుకాణాల ద్వారా పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఇది పురోగమన విధానమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పేదలకు సక్రమంగా నిత్యావసరాలు అందేలా చూడాలనే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వంలో తొలిరోజు సగటున 11 లక్షల మంది రేషన్ తీసుకోగా.. నిన్న ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 18.87 లక్షల కుటుంబాలు రేషన్ అందుకున్నాయని తెలిపారు. ఎప్పుడు వస్తుందో తెలియని రేషన్ వాహనాల కంటే షాపుల వద్దకు వెళ్లడమే ప్రజలు సౌకర్యంగా భావిస్తున్నారనేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఇక పనులు మానుకుని రేషన్ వాహనాల కోసం పడిగాపులు కాయాల్సిన పనిలేదన్నారు. 15 రోజుల వరకు చౌకధరల దుకాణాల్లో రేషన్ పొందవచ్చని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ అందిస్తామన్నారు. భవిష్యత్ లోనూ ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

# ముస్లిం ఓట్ల కోసమే సిందూర్‌పై మమత వ్యతిరేకత

కాంగ్రెస్‌కు చెందిన అనేకమంది సీనియర్ నాయకులు వాటిలో పాల్గొన్నారని ఆరోపించారు. ఆ అల్లర్లను ఎదుర్కొనేందుకు సరిహద్దు భద్రత దళాన్ని పంపిస్తామంటే తృణమూల్ సర్కారు అంగీకరించలేదని, వారు వచ్చిఉంటే హిందువుల్ని కాపాడటం వీలయ్యేదని చెప్పారు. ఆదివారం కోల్‌కతాలో భాజపా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

**సిందూరం విలువ అర్థమయ్యేలా చెప్పండి**

“ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించడం ద్వారా స్థాయి దిగజార్చుకుని మమత మనదేశ మాతృమూర్తుల్ని, సోదరీమణుల్ని అవమానిస్తున్నారు. ఆమె కోట్లమంది ఆడబిడ్డల భావోద్వేగాలను కించపరిచారు. సిందూరానికి ఉన్న విలువేమిటో ఇలాంటివారికి అర్థమయ్యేలా చెప్పండి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ఆడబిడ్డలు ముఖ్యమంత్రికి, తృణమూల్ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పిస్తారు. బంగ్లాదేశ్ చొరబాటుదారుల కోసం సరిహద్దుల్ని మమత తెరిచి ఉంచారు. దేశ భద్రతతో ముడిపడిన తదుపరి ఎన్నికల్లో రాష్ట్ర సర్కారును కూకటివేళ్లతో పెకిలించడానికి భాజపా శ్రేణులు పాటుపడాలి. బెంగాల్‌లో రాబోయేది భాజపా ప్రభుత్వమే. హింసాత్మక మార్గంలో వెళ్లకుండా ఎన్నికల్లో డిపాజిట్లను దక్కించుకోవడం మమతకు కూడా కష్టం. ఆమె అధికారంలోకి వచ్చాక.. బెంగాల్‌ను అక్రమ చొరబాట్లు, నేరాలు, అవినీతి, అత్యాచారాలు, దాడులకు అడ్డాగా మార్చారు. వందలమంది భాజపా కార్యకర్తలు హత్యకు గురయ్యారు” అని అమిత్ షా చెప్పారు. సరిహద్దు భద్రత దళం (బీఎస్ఎఫ్) కోసం అవసరమైన భూమిని బెంగాల్ సర్కారు కేటాయిస్తే చొరబాట్లను అడ్డుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల ద్వారానే తృణమూల్ పార్టీ అధికారంలో ఉంటోందని, అందుకనే భూమిని కేటాయించడం లేదని ఆరోపించారు.

**రూ.2,800 కోట్లతో ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ఆధునికీకరణ**

దేశంలో ఫోరెన్సిక్ ప్రయోగశాలల ఆధునికీకరణ, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.2,800 కోట్లు వెచ్చించాలని కేంద్రం యోచిస్తున్నట్లు అమిత్ షా చెప్పారు. కేసులను ఛేదించడంలో ఈ ల్యాబ్‌లు అందిస్తున్న సేవలు విలువైనవని కొనియాడారు. కోల్‌కతా శివార్లలో కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలను ఆయన ప్రారంభించారు. పేదలకు సత్వర న్యాయం జరగడానికి, కేసులలో అమాయకులు బలికాకుండా చూడడానికి నేరశిక్షా స్మృతుల్లో మార్పులు చేసినట్లు తెలిపారు.

# జూన్ 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు - జగన్ విమర్శలు

ఉపయోగపడిందేమీ లేదని విమర్శించారు. తమ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం అప్పులో 44 శాతానికి సమానమైన రుణాన్ని ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే తీసుకుందని ఆరోపించారు. ఈ ఏడాది కాలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి గానీ, సంక్షేమ కార్యక్రమాలు గానీ చేపట్టకుండానే ఇంత భారీగా అప్పులు చేయడంపై ఆయన మండిపడ్డారు.

ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని జగన్ పేర్కొన్నారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), జాతీయ గణాంక కార్యాలయం (ఎంఓఎస్‌పీఐ) విడుదల చేసిన గణాంకాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ గణాంకాలు ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాలను స్పష్టం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు.

స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో ఆర్థిక లోటు గతంలో 4.08 శాతం ఉండగా, అది ఇప్పుడు 5.12 శాతానికి పెరిగిపోయిందని తెలిపారు.

జ అదేవిధంగా, జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 2.65 శాతం నుంచి ఏకంగా 3.61 శాతానికి ఎగబాకిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

కరోనా మహమ్మారి వంటి ఎలాంటి ప్రతికూల పరిస్థితులు లేనప్పటికీ, రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో ఏకంగా 35.64 శాతానికి చేరడం ఆందోళనకరమని అన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం సమీకరించిన రుణాలలో కేవలం 23.49 శాతం మాత్రమే మూలధన వ్యయం కోసం కేటాయించారని, తమ హయాంలో ఇది 33.25 శాతంగా ఉండేదని జగన్ గుర్తుచేశారు.

చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని జగన్ ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, లేకపోతే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## సైన్యంలో మత విశ్వాసాల కంటే కమాండింగ్ అధికారి ఆదేశాలే శిరోధార్యం

ఇందులో సిక్కు, జాట్, రాజ్‌పుట్ దళాలు ఉన్నాయి. సిక్కు దళానికి శామ్యూల్ ట్రూప్ లీడర్‌గా నియమితులయ్యారు. మతపరమైన కార్యక్రమాల కోసం ఈ రెజిమెంట్‌లో మందిరం, గురుద్వారా మాత్రమే ఉన్నాయి. అన్ని మతాల వాళ్లు ప్రార్థనలు చేసుకొనేందుకు అవకాశం కల్పించే సర్వధర్మ స్థలం లేదు. చర్చి కూడా లేదని పిటిషనర్ పేర్కొన్నారు. తాను మిగతా దళ సభ్యులతో కలిసి మందిర ప్రాంగణంలోకి వెళ్లేవాడినని, గర్భగుడిలోకి వెళ్లేందుకు మాత్రం నిరాకరించానని, తన క్రిస్టియన్ మతం ఇందుకు అనుమతించదని పేర్కొన్నారు. దీనిపైనే తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారని.. 2021లో విధుల నుంచి తొలగించారని, తనకు పింఛను, గ్రాట్యుటీ కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. తనను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు.

**ఉన్నతాధికారి ఆదేశం పాటించాల్సిందే: కేంద్రం**

రెజిమెంట్‌కు సంబంధించిన మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడం కీలకమని కమాండెంట్, ఇతర అధికారులు చెప్పినా కమలేశన్ హాజరుకాలేదని కేంద్రం తన వాదనల్లో పేర్కొంది. భక్తిపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా దళాల్లో యుద్ధ స్ఫూర్తి రగులుతుందని, కమలేశన్ మాత్రం వాటికి దూరంగా ఉంటున్నారని.. దీని వల్ల దళాల నైతిక స్థైర్యం దెబ్బతినే ప్రమాదం ఉందని కేంద్రం వాదించింది. మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడం సైనిక విధుల్లో భాగంగా తప్పనిసరిగా పాటించాల్సిన వృత్తిపరమైన బాధ్యత అని పేర్కొంది. ఈ వాదనతో నవీన్ చావ్లా, షాలిందర్ కౌర్ ధర్మాసనం ఏకీభవించింది. “పిటిషనర్‌కు తన మత విశ్వాసాలను పాటించే అధికారం ఉంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. అదే సమయంలో బాధ్యతలూ ఉంటాయి. యుద్ధంలోకి దళసభ్యులకు నేతృత్వం వహించడమే కాదు.. వారితో బంధాలు ఏర్పరచుకోవాలి. స్ఫూర్తి రగిలించాలి. ఇది మనది అన్న భావన కల్పించాలి. ప్రస్తుత కేసులో మత స్వేచ్ఛ అనేది ప్రశ్నే కాదు. ఎవరైనా పైఅధికారి ఆదేశాన్ని అనుసరించాల్సిందే.. పిటిషనర్ తన కమాండింగ్ అధికారి ఆదేశం కంటే మతాన్ని ఉన్నత స్థానంలో ఉంచారు. ఇది క్రమశిక్షణారాహిత్యమే” అని పేర్కొంది.

**మత స్వేచ్ఛ ఉంది కానీ..**

సాయుధ బలగాల క్రమశిక్షణకు ప్రమాణాలు భిన్నంగా ఉంటాయన్న న్యాయస్థానం “దళాల్లో స్ఫూర్తి నింపడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో కమాండింగ్ అధికారులే నిర్ణయిస్తారు. ఇందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవు. పిటిషనర్ రెజిమెంట్‌లో మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడానికి తిరస్కరించారు. వివిధ స్థాయిల్లో అతనికి కౌన్సెలింగ్ ఇచ్చినా ప్రయోజనం లేకపోయింది. మత స్వేచ్ఛను మేం గుర్తిస్తున్నాం. అదే సమయంలో కమాండింగ్ అధికారిగా పిటిషనర్ తన దళాల ఐక్యతకు, నైతిక స్థైర్యానికి ప్రాధాన్యమివ్వాలి. ఇది ఒక పౌరుడి కోణంలో చూస్తే కఠినంగా అనిపించొచ్చు. కానీ సాయుధ బలగాల క్రమశిక్షణ భిన్నంగా ఉంటుంది. ఈ కేసులో కోర్టు మార్షల్ విచారణ సరికాదు. అది సాయుధ బలాల లౌకిక స్వరూపానికి హాని కలిగించొచ్చు. మన సాయుధబలగాల్లో అన్ని మతాలు, కులాలు, జాతులు, విశ్వాసాలకు చెందిన వ్యక్తులు ఉంటారు. వారందరి ప్రధాన ఉద్దేశం బాహ్యశక్తుల నుంచి దేశాన్ని రక్షించడమే. అందుకే వారంతా కులం, మతం, ప్రాంతంతో విడిపోకుండా యూనిఫామ్‌తో ఏకమవుతారు” అని పేర్కొంది.

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

ప్రయోజనాలను రాష్ట్ర అధికారులు వివరించనున్నారు. గత నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను ప్రధానమంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రికి స్వయంగా వివరించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ఆర్థిక శాఖ, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు సహా ఇతర ఉన్నతాధికారులు నేడు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేథ్ కి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

ఈ ప్రజెంటేషన్‌లో ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులు కేంద్రానికి అందించనున్నారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణకు సంబంధించిన అంశాలు, ప్రజలకు కలిగే లాభనష్టాలపై స్పష్టమైన చిత్రాన్ని ఇవ్వనున్నారు. అంతేకాకుండా, భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ఆర్థికంగా స్వీయ సమృద్ధి సాధించేలా ఉంటుందని, ఒక స్వయం సమృద్ధ ఆర్థిక ప్రాజెక్టుగా నిలుస్తుందని కూడా వివరించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి వ్యక్తమయ్యే అవకాశం ఉన్న అభ్యంతరాలకు కూడా ఈ ప్రజెంటేషన్‌లో సమాధానాలు ఇచ్చేలా ఏపీ అధికారులు సన్నద్ధమైనట్లు సమాచారం. ఈ సమావేశం ద్వారా ప్రాజెక్టుకు కేంద్రం నుంచి సానుకూల స్పందన లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటీ పార్క్ హిల్ - 3 లో ఎకరం కోటి రూపాయల చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. అలాగే, కాపులుప్పాడలో ఎకరా యాభై లక్షల రూపాయల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. కేవలం బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు, మీరు చేసిన ఆరోపణలను నిరూపించండి. ఈ ఛాలెంజ్‌కు మీరు సిద్ధమా జగన్ రెడ్డి గారు?” అని ప్రశ్నించారు.గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త కంపెనీని కూడా తీసుకురాలేకపోయారని, పైగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారని లోకేశ్ ఆరోపించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని తాము పనిచేస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు రాబడుతున్నామని, నూతన కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడం చూసి జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. “ఈనో వాడండి, కాస్త రిలీఫ్ వస్తుంది” అంటూ లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, ఎవరైనా ఆధారాలతో వస్తే చర్చకు సిద్ధమని ఆయన పునరుద్ఘాటించారు.

## భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి పీయూష్ గోయల్

దృష్టికి తీసుకువెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా.. అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. ఈమేరకు ప్రపంచ వ్యాణిజ్యసంస్థ యూఎస్‌కు నోటీసులు పంపగా.. వాటిని అగ్రరాజ్యం తిరస్కరించింది.

## భాజపా పూర్తి కంట్రోల్‌లో అన్నాడీఎంకే సీఎం స్టాలిన్ ధ్వజం

పెట్టుకున్న ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకేపై స్టాలిన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్నాడీఎంకే పూర్తిగా భాజపా కంట్రోల్‌లోకి వెళ్లిపోయిందని, ప్రతిపక్ష నేత పళనిస్వామి రాష్ట్రాన్ని భాజపా చేతిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది ఎప్పటికీ జరగదన్నారు. భాజపా కూటమి అధికారంలోకి వస్తే.. మతం, కుల ఆధారిత మత హింసను రెచ్చగొట్టి, ప్రజల్ని అన్ని రకాలుగా విభజిస్తారని సీఎం వ్యాఖ్యానించారు. పిల్లలను చదువుకోనివ్వరని, పారిశ్రామిక వృద్ధి ఉండదని, హిందీని బలవంతంగా రుద్దడం ద్వారా తమిళనాడు ప్రత్యేకతలను నాశనం చేస్తారని ప్రజలకు వివరించాలని డీఎంకే శ్రేణులకు సూచించారు. వారికీ తగిన సమాధానం ఇవ్వాలంటూ టీవీకే చీఫ్, సినీనటుడు విజయ్ పేరు ప్రస్తావించకుండా పరోక్షంగా సీఎం వ్యాఖ్యానించారు.సీఎం స్టాలిన్ వ్యాఖ్యలను మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి తోసిపుచ్చారు. డీఎంకే ప్రజలకు ద్రోహం చేసిందన్నారు. దిల్లీలో గతంలో అధికారంలో ఉన్న సమయంలో విద్యను రాష్ట్ర జాబితాలోకి తేలేకపోయారని విమర్శించారు. అధికారం కోల్పోతే మాత్రం ఈ అంశాన్ని తెరపైకి తెస్తున్నారంటూ మండిపడ్డారు. మరోవైపు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్రన్ సైతం సీఎం వ్యాఖ్యలపై స్పందించారు. ‘యూపీఏ పాలనతో పోలిస్తే రాష్ట్రానికి ఎక్కువ నిధులు ఎలా వచ్చాయో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సైతం వివరించారు. మీరు ఈ డ్రామాలను ఎంత కాలం ప్రదర్శిస్తారు” అని ప్రశ్నించారు.

# 27వ డివిజన్‌లో రేషన్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ఈ నెల 1నుంచి రేషన్ షాప్ లలో సరుకుల పంపిణీ నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ అధ్యక్షులు పప్పు శ్రీనివాస్ రావు, డివిజన్ సభ్యులు వాకటి వెంకటేష్, శివ నారాయణ, రామకృష్ణ, సాయి, హేమంత్, సుబ్బారావు, నవీన్, రవి, ప్రభు కుమార్, ఎస్‌డీ కరిముల్లా పాల్గొన్నారు.

## మంగళగిరిలో త్వరలోనే రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీ... మంత్రి నారా లోకేశ్ సమీక్ష

**ఉండవల్లి నివాసంలో అధికారులత మంత్రి నారా లోకేశ్ సమావేశం**

**ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష**

**భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ**



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)

మంగళగిరి నియోజకవర్గంలో త్వరితగతిన రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి మొదటి విడతగా సుమారు 3 వేల మందికి శాశ్వత పట్టాలు అందజేయడం జరిగింది. రెండో విడతలో 2,500 ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలి. రైల్వే, కాలువ, అటవీ, దేవాదాయ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను తర్వితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మంగళగిరిలో యూ1, ఐ2 జోన్లు, భవన నిర్మాణ అనుమతులు సీఆర్డీయే నుంచి ఎంటీఎంసీకి బదిలీ చేసే అంశంపైనా సమావేశంలో చర్చించారు.

**భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ**

మంగళగిరి నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, స్టోమ్ వాటర్ డ్రైన్స్, తాగునీరు, అండర్ గ్రౌండ్ గ్యాస్, పవర్ ప్రాజెక్టులపైనా సమావేశంలో చర్చించారు. ఆగష్టు నాటికి ఆయా ప్రాజెక్టుల డీపీఆర్ లను పూర్తిచేసి అన్ని పనులు ఒకేసారి ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిధుల సమీకరణపై అధికారులు ఈ సం దర్భంగా మంత్రికి వివరించారు. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసిం హస్వామి దేవస్థానం అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై చర్చిం చారు. డిజైన్స్ ను పకడ్బందీగా తయారుచేయాలని మంత్రి ఆదేశించారు.

**పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టండి**

మంగళగిరి నియోజకవర్గంలో పీఎం సూర్య ఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద 37వేల దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించారు. లబ్ధిదారులకు అవసరమైన రుణ సదుపాయం కోసం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

**నవంబర్ లో మంగళగిరి-తెనాలి-నారాకోడూరు రహదారి నిర్మాణ పనులు ప్రారంభం**

నిత్యం రద్దీగా ఉండే మంగళగిరి-తెనాలి-నారాకోడూరు మధ్య రోడ్డు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. జులై 15 నాటికి డీపీఆర్ సిద్ధం అవుతుందని, ఈ ఏడాది నవంబర్ లో పనులు ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు రూపొందించిన వివిధ ప్రణాళికలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. గుంటూరు-బాపట్ల రహదారి నిర్మాణంపైనా సమావేశంలో చర్చించడం జరిగింది. చినకాకాని ఐటీ పార్క్, మోడల్ స్కూల్ గా నిడమర్రు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, మంగళగిరిలో వీవర్స్ శాల, పార్క్ ల అభివృద్ధి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంశాలతో పాటు పెనుమాక, మంగళగిరి, దుగ్గిరాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం, నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిటీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణంపైనా సమావేశంలో చర్చించారు.



# 23వ డివిజన్‌లో రేషన్ షాపు ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు 23వ డివిజన్లో రేషన్ షాపు ప్రారంభించారు. రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం రేషన్ దారులకు నిత్యవసర సరుకులు రేషన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లేటి పవన్ కుమార్, షేక్ బాబు, గోపు ఆంజనేయులు, బద్రి, రాము,అక్బర్ అశ్రిఫిన్ పాల్గొన్నారు.



# పెద్దఎత్తున మొక్కలు నాటాలి




రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నందున నిర్దేశించిన లక్ష్యం మేరకు గృహ నిర్మాణాలను పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టే గృహ నిర్మాణాలపై అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, త్వరగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తీ చేసేలా సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పెండింగ్ లో వున్న అంశాలను వేగంగా పూర్తి చేయాలని, అలాగే పిల్లల ఆధార సీడింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్, ఆదేశించారు. వాట్సాప్ గవరెన్స్ సేవలపై రూపొందించిన క్యూ ఆర్ కోడ్ విధానాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్షిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఫారం పాండ్స్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పూర్తీ చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా లేబర్ మొబిలైజేషన్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు కూలీలకు రోజువారి సగటు వేతనం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్, అధికారులను ఆదేశించారు. వీడియో సమావేశంలో డిఎఫ్ఓ సోషల్ పారెస్ట్ రాజశేఖర్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ బాల శంకరరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర రావు, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుంచి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్4 వెన్నుపోటు దినంగా పాటిద్దాం
# ప్రజల్ని మోసం చేసిన ప్రభుత్వాన్ని నిలదీద్దాం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 2)**

మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి, ప్రకటించిన పథకాలను అటకెక్కించి, ప్రజలకు "వెన్నుపోటు" పొడిచిన ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వెలిగండ్ల మండలం వెలిగండ్లలోని వైయస్ ఆర్ సెంటర్ వైయస్ ఆర్ బొమ్మ "నాలుగు రోడ్ల కూడలి" వద్ద ఉదయం 10:30 గంటలకు నిరసన కార్యక్రమాన్ని తెలియజేస్తున్నట్లు గుంటక తిరుపతి రెడ్డి ప్రకాశం జిల్లా ఊపా అధ్యక్షుడు తెలిపారు. ఆయతో పాటు ప్రకాశం జిల్లా జడ్పీటీసీ సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల మండలం జడ్పీటీసీ సభ్యులు కన్వీనర్ గజ్జల వెంకట రెడ్డి , మాజీ పీఏసీఎస్ చైర్మన్ పోల్లా సుబ్రహ్మణ్యం యాదవ్ , మాజీ పీఏసీఎస్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, రాళ్లపల్లి ఎంపిటిసి గిద్దా బ్రహ్మయ్య, ఎలిక నారాయణ యాదవ్, మేదం ఆదిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అనిల్, ఆవులు తిరుపతిరెడ్డి , ఏటీఆర్ బొబ్బ వెంకటరెడ్డి, గంజి పరమేశ్వర్‌రెడ్డి, మోడీ నారాయణ యాదవ్ ,అయన కోట రంగయ్య నన్నసాని, నారాయణ, ఎస్.కె కమల్ వలి, టైలర్ నరసయ్య, బాలస్వామిరెడ్డి, నువ్వు గోన జేమ్స్, గజ్జల నాగిరెడ్డి, మాజీ డీలర్ గంగయ్య, సుబ్బారెడ్డి ,తగరం దేవస్థానం సంగటి బాబు, అనమలు గుర్తి, డేవిడ్, వేమవరపు చినబాబు, మండల మహిళా అధ్యక్షురాలు విమలమ్మ,ఇల్లూరు పుల్లారెడ్డి, అన్నెం వెంకటరెడ్డి, గాలి వెంకటేశ్వర్లు, పాతపూడి నాని, గంజి రవీంద్రారెడ్డి, యామన వెంకటరెడ్డి, చందా కాశిరెడ్డి ,సైకం తిరుపతిరెడ్డి, మల్లీ బోయిన నాగేశ్వరావు, మెతుకుల్ల ఆదినారాయణ, మల్లెబోయిన సురేష్, గంద్ర వెంకటరెడ్డి, వెన్న రమణారెడ్డి, రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సైకం రమణారెడ్డి, గాలి సుబ్బరాయుడులు కూడా పాల్గొననున్నట్లు తెలిపారు.




# వంద కొట్టు 1200 పట్టు

బడ్జెట్ కేటాయింపులు సగానికి తగ్గించారు. వేతనాల చెల్లింపులు సకాలంలో జరగడం లేదు. పథకం అమలులో రాజకీయ జోక్యం పెరిగింది. పిసిపల్లి మండల కేంద్రంలో ఉపాధి కూలీలను స్వయంగా కలిసి వారి సమస్యలపై మాట్లాడటం జరిగింది. ఐదు వారాలుగా చేసిన పనికి కూలి డబ్బులు చెల్లించలేదని, దీంతో ఏం తిని బతకాలి, డాకా గ్రూపులకు పొదుపు బకాయిలు ఎలా చెల్లించాలి, రోజువారి షుగరు బీపీ ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు ఎలా వస్తాయని కూలీలు ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. పనికి రాని వారికి కూడా మస్టర్ వేసి డబ్బులు చెల్లిస్తున్నారన్నారు. జాబ్ కార్డు లేవు. ఏ రోజు ఎంత వేతనం నమోదు చేస్తున్నారో తెలియదు. బ్యాంకు ఖాతాకు డబ్బులు జమైతే మాకు మెసేజ్ వస్తుందని, అప్పుడు మాత్రమే వివరాలు తెలుస్తాయన్నారు. ప్రశ్నించిన వారిని ముప్పు తిప్పలు పెడతారని, అందుకనే మౌనం దాల్చుతున్నామన్నారు. పని ప్రదేశంలో ఎండలకు సేద తీరేందుకు టెంట్ సౌకర్యం మజ్జిగ సరఫరా లేదన్నారు. ఇంటి నుంచి 6 గంటలకు బయలుదేరి 11:30 గంటలకు తిరిగి వస్తామని రెండు గంటలు రానుపోను ప్రయాణకాలం పడుతుందన్నారు. కూలీలు చెప్పిన వివరాలను పీసీపల్లి ఏపీవో జహంగీర్ భాషతో చర్చించగా, తాను వచ్చి కేవలం 45 రోజులు మాత్రమే అయ్యిందని, మీరు చెప్పిన అవినీతి అవకతవకల గురించి సిబ్బందితో వెంటనే చర్చించి నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. జాబ్ కార్డులు సరఫరా ప్రభుత్వము నుండి లేదని, కొత్తవి రాగానే పంపిణీ చేస్తామని అన్నారు.

# ఇది వెన్నుపోటు ప్రభుత్వం

విధానం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అనంతరం జూన్ 4వ తేదీన జరిగే వెన్నుపోటు నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను పార్టీ నాయకులతో కలిసి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్, ఒంగోలు రూరల్ పార్టీ అధ్యక్షులు మన్నే శ్రీనివాసరావు, భూమ రెడ్డి రవణమ్మ, సాదం విజయలక్ష్మి, షేక్ నాగూర్ తదితరులు పాల్గొన్నారు.




# నిలువ నీడలేక అల్లాడుతున్న పేదలు
# పక్కా ఇల్లు వెంటనే ఇవ్వాలి

## సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 2)**

ఉండటానికి, తలదాచుకోవటానికి నెత్తిన నీడలేక నిరుపేదలు అల్లాడిపోతున్నారని, కాబట్టి అర్హులైన పేదలందరికీ పక్కాఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి అనేక వాగ్దానాలు చేశారు. వాటిని అమలు పరచడంలో జాప్యం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నదని పదేపదే చెబుతున్నారు. అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎన్నికల ముందు ఉన్న ఆర్థిక పరిస్థితి తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలాల నిర్మాణం చేపట్టిందని, వాటిల్లో 50 శాతం కూడా పూర్తి కాలేదని, ఆగిపోయిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన హామీలో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి నిర్మాణం చేపట్టాలని, సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, యర్రగొండపాలెం మండల సహాయ కార్యదర్శి నక్కా తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.




# కొండపి పోలీస్ స్టేషన్‌లో
# యోగా కార్యక్రమంపై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఉత్తర్వుల ప్రకారం, కనిగిరి ఎస్డీపీవో సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనలపై కొండపి పోలీస్ స్టేషన్ నందు సీఐ జి సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రేమ్ కుమార్, రమేష్ , సిబ్బందితో కొండపి పోలీస్ స్టేషన్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజు సిబ్బంది ఇంటి దగ్గరనే యోగాను సాధన చేయాలని ఆరోగ్యాన్ని సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు.









# విపత్తు నిర్వహణకు స్పేస్ టెక్నాలజీ సాయం... సీఎం చంద్రబాబు సమక్షంలో ఇస్రో-ఆర్టీజీఎస్ ఒప్పందం

### ఐదేళ్ల పాటు ఒప్పందం
### ప్లాట్‌ఫామ్‌ను మరింతగా అభివృద్ధి
### 42కి పైగా అప్లికేషన్లలో పనిచేయనున్న టెక్నాలజీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 02)**

ప్రభుత్వ పాలనలో స్పేస్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగువేసింది. ఇందులో భాగంగా సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఇస్రో-ఆర్టీజీఎస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఐదేళ్ల పాటు సాగే ఈ ఒప్పందం ద్వారా శాటిలైట్ చిత్రాలు, శాస్త్రీయ సమాచారంతో %జుఇజుష్ట్రజూ% ప్లాట్‌ఫామ్‌ను మరింతగా అభివృద్ధి చేయనున్నారు. ఇది వ్యవసాయం, వాతావరణం, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల్లో 42కి పైగా అప్లికేషన్లలో పనిచేయనుంది. ఆధునిక సాంకేతికతలను సమన్వయం చేసి... విపత్తుల నిర్వహణలో మెరుగైన ఫలితాలు అందించి ప్రజల భద్రతకు దోహదపడుతుంది. ప్లాట్‌ఫామ్ శాటిలైట్‌లు, డ్రోన్లు, పరికరాలు, సెన్సార్లు, మొబైల్ ఫోన్ల ఫీడ్, సీసీటీవీ వంటి వనరుల నుంచి డేటాను సమగ్రంగా సేకరించి ప్రజలకు %ఐఖఐ, ఇనీబిశిరీజుచీచీ% రూపంలో తక్షణ హెచ్చరికలు, సూచనలు చేస్తుంది. ఈ ఒప్పంద ద్వారా ముఖ్యంగా విపత్తు నిర్వహణలో ప్రజలకు అత్యంత ఖచ్చితమైన సమాచారం త్వరితగతిన చేరవేసే అవకాశం లభిస్తుంది. ఇస్రో డైరెక్టర్ రాజరాజన్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ మధ్య జరిగిన కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.







**లక్ష మంది టెక్ అప్రెంటీస్ ల శిక్షణా కార్యక్రమం**

దేశవ్యాప్తంగా ఐటీ పరిశ్రమ స్థితిగతులు, ఏపీలో టెక్ అవకాశాలపై నాస్కామ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సచివాలయంలో నాస్కామ్ అధ్యక్షుడు రాజేష్ నంబియార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శ్రీనివాసన్ , నాస్కామ్ ఆర్ అండ్ డీ హెడ్ శివప్రసాద్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఐటీ రంగంలో ఏపీని ముందుకు తీసుకువెళ్లేందుకు స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని ప్రోత్సహించాల్సిన అంశాలపై సీఎం నాస్కామ్ ప్రతినిధులతో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో సాంకేతికత జోడింపు వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఐటీ పరిశ్రమకు అవసరమైన టెక్ నిపుణుల్ని తయారు చేసేందుకు టెక్ అప్రెంటీస్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా నాస్కామ్ ను సీఎం కోరారు. ఆంధ్రప్రదేశ్ లో లక్ష మంది టెక్ అప్రెంటిస్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించటం ద్వారా ఐటీ కంపెనీలకు అవసరమైన మానవ వనరులను అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

**విశాఖ, తిరుపతిలలో ఏఐ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్స్**

విశాఖ, తిరుపతిలో జిల్లా స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్ ఏర్పాటుకు నాస్కామ్ ప్రతిపాదన చేసింది. భూ సంబంధిత అంశాలు, వైద్యారోగ్యం, విద్యా రంగాల్లో ఓపెన్ ఏఐ ల్యాబ్ లు ఏర్పాటు చేసి పౌరసేవల్ని అందించొచ్చని వెల్లడించింది. బిల్డ్ ఇండియా ఇన్నోవేషన్ పైప్ లైన్ కార్యక్రమాన్ని బలోపేతం చేసేలా ఏపీలో గ్రామీణ టెక్ సొల్యూషన్స్ కు అవకాశం ఉందని నాస్కామ్ వివరించింది. వ్యవసాయం, వైద్యారోగ్యం, వాతావరణం ఇతర అంశాల్లో ఏఐ సాంకేతికతతో వందకు పైగా గ్రామీణ స్టార్టప్స్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు నాస్కామ్ ప్రతినిధులు సీఎంకు వివరించారు.

# ఇంటి స్థలం లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3సెంట్లు ఇవ్వాలి

### ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి
### చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలను వెంటనే అమలు చేయాలి
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

ఒంగోలు నగరంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా నగరంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తానన్న మాటలు నిలబెట్టుకోవాలని, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కోటమి ప్రభుత్వం ఏర్పడి పది మాసాల అయిన ప్రజల సంక్షేమ మర్చిపోయి బడా కార్పోరేటర్లకు అణువుగా వారి ఖజానాలు నింపే విధంగా పరిపాలన సాగిస్తున్నాడని అమ్మ ఒడి,తల్లికి వందనం వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు, మహిళకు 1500,ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, రైతుకు పెట్టుబడి సహాయం 20వేలు వంటి సూపర్ 6పథకాలను వెంటనే అమలుపరిచేలా తగు చర్యలు తీసుకోవాలని అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు భూమి ఇచ్చి గృహ నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని లేని పక్షాన ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు నాటి పేదల పక్షాన నిలబడి పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి మండల తహసిల్దార్ ల ద్వారా వినతి పత్రాలు పంపిస్తున్నామని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యం. యల్.నారాయణ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పేదో వాడి ఇంటి కల కలగానే మిగిలిపోయిందని గత ప్రభుత్వం అగ్రహారం దగ్గర ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూయించాలని ఒక సెంటు భూమిని రెండు సెంట్లుగా మార్చి పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని లేని పక్షాన పేదల పక్షాన సదరు భూములను అర్హులైన పేదలతో ఆక్రమించి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. ఈపాటికే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న 42వ డివిజన్ సరళాదేవినగర్,16వ డివిజన్ దత్తాత్రేయ కాలనీ,కార్మిక నగర్ గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ వారికి అర్జీలను సమర్పించడంజరిగింది. మీ డిమాండ్స్ ను ప్రభుత్వం తెలియజేస్థానని, తనపరిధి లోని సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, జిల్లా కార్యవర్గం సభ్యులు ఆర్. రామకృష్ణ, యం.విజయ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు, ఎంఏ సలార్, నూనె మోహన్ రావు, శాఖ కార్యదర్శులు అంకయ్య,పోలమ్మ,గోపి,వసంత, మావుళ్ళమ్మ, వెంకటరమణ, వివిధ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు

### డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 2)

పామూరులో తరచు ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని తన దృష్టికి రావడంతో డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తన సిబ్బంది అయిన పామూరు సి ఐ భీమా నాయక్, ఎస్ ఐ కిషోర్ బాబు , వెలిగండ్ల ఎస్ ఐ కృష్ణ పావని తో కలిసి సోమవారం పామూరు మమ్మీ డాడీ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ రోడ్డుని ఆక్రమించి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న షాపులకు ఫైన్ వేయించి పంచాయతీ సిబ్బందితో కలిసి ఆక్రమణలని తొలగించారు. ఈ సందర్భంగా డి.ఎస్పీ మాట్లాడుతూ ప్రజలను అసౌకర్యానికి గురి చేస్తూ రోడ్డు ని ఆక్రమిస్తే ఈ సారి చట్ట పరమైన కేసులు పెడతామని హెచ్చరించారు.

# తోపూరి నరసింహం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 2)

లింగసముద్రం మండలం జంపాలవారి పాలెం గ్రామంలో రెండు రోజుల క్రితం తోపూరి నరసింహం హత్యకు గురికాగా, ఆయన కుమారుడు రమేష్, ఇతర కుటుంబ సభ్యులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం పరామర్శించారు. హత్యకు సంబంధించి, కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు నాగేశ్వరరావు సూచించారు.

# సెలూన్ వృత్తి కోర్సులను నాయీ బ్రాహ్మణులకు పరిమితం చేయాలి

### రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి, బీసీ సమన్వయ కమిటీ ప్రకాశం జిల్లా కన్వీనర్ మస్తాన్‌రావు, నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు కరేటి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

కేంద్ర ప్రభుత్వం పీఎం-ఏజీఏవై పథకంలో భాగంగా నాక్ వారు ఎస్సీలకు నిర్వహించే సెలూన్ వృత్తి కోర్సులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీలకు నిర్వహించకుండా చూడాలని, నాయీ బ్రాహ్మణుల ప్రాచీన కులవృత్తి అయిన క్షవర వృత్తి కేవలం నాయీ బాహ్మణులకే శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు అందజేయాలని, సెలూన్ షాపులకు లోన్లు, ప్రోత్సాహాలు కల్పించాలని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి, బీసీ సమన్వయ కమిటీ ప్రకాశం జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్ రావు, నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు కరేటి నరసింహారావు సోమవారం స్పందనలో అర్జీ అందించారు. నాయీ బ్రాహ్మణుల ప్రాచీన కులవృత్తి అయిన క్షవర వృత్తిని , ఇతర కులస్తులు నేర్చుకుని స్పా సెంటర్ లు , బ్యూటీషియన్ కోర్సులు అంటూ వ్యభిచారాలకి పాల్పడుతున్నారు. సెలూన్ల మాటున తుపాకులు అమ్మకం వంటి అసాంఘిక కార్యక్రమానికి అడ్డాగా సెలూన్‌లను మారుస్తూ నాయి బ్రాహ్మణ కులవృత్తిని అపహాస్యం చేస్తున్నారు. పైగా పీఎం ఏజేఏవై పథకంలో ఎస్సీలకు బ్యూటీషియన్ , సెలూన్ వృత్తి కోర్సులను నేర్పించి, సర్టిఫికెట్లను ప్రదానం చేసి, లోన్లు ఇచ్చి ప్రోత్సహిస్తుంది. కానీ సెలూన్ వృత్తి లేదా క్షవర వృత్తి అనేటువంటిది నాయి బ్రాహ్మణుల ప్రాచీన కులవృత్తి. ఈ కుల వృత్తిలోకి ఇతరులు రావడం వల్ల మేము ఆర్థికంగా దెబ్బతింటున్నాము. సామాజికంగా వెనుకబడి మా భద్రతను కోల్పోతున్నాము. సెలూన్ వృత్తిలో క్రొత్త పోకడలకు పోయి రకరకాల పిచ్చి డిజైన్లతో మోడ్రన్ క్రాఫ్‌ల పేరిట అపహాస్యానికి గురయ్యేలా కటింగ్ చేయటం వల్ల పాఠశాలలలోనూ ఉపాధ్యాయులు, పిల్లలను స్కూలుకు రానివ్వకుండా చేస్తున్నారు. వీటన్నిటికీ కారణం ఇతర కులస్తులు మా కులవృత్తిపై అజమాయిషి చేయడమే. దయవుంచి మా కుల ప్రాచీన కులవృత్తి అయిన క్షవరవృత్తిలోకి ఇతర కులస్తులకు ట్రైనింగ్ నిర్వహించి వారికి సర్టిఫికెట్స్ ఇచ్చి ప్రోత్సహించవద్దని, నాయీ బ్రాహ్మణ కులస్తులకు మాత్రమే చెందిన మా ప్రాచీన కులవృత్తిని మేము చేసుకునేలా తగిన ప్రోత్సాహాలు మాకు కల్పించాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా సెలూన్ షాపులు నిర్వహించే విధంగా తగిన రాయితీలు, శిక్షణలు, సర్టిఫికెట్ జారీ వంటి కార్యక్రమాలు చేపట్టి మా కమ్యూనిటీ ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లే చర్యలు తీసుకుంటారని విన్నవించుకున్నారు.

# ప్రజా ఫిర్యాదులపై సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 79 ఫిర్యాదులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(మీ కోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా పోలీస్ అధికారులకు విన్నవించు కున్నారు. అధికారులు ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, జాబ్ మోసాలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి వినయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై అధికారులు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, సిసియస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ పై అధికారులు ఆడిట్ చేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 2)

పీజీఆర్ఎస్ పై అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల రూపంలో కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 142 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటికి పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, అధికారులు వాటిని పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. సమస్య పరిష్కారమైతే అర్జీదారులకు లిఖిత పూర్వకంగా ధృవీకరణ పత్రాలను ఇవ్వాలన్నారు. తెలుగు భాషలోనే వాటిని జారీ చేయాలన్నారు. పరిష్కారమైన వాటిని నిబంధన ప్రకారం ఫోటోలతో అప్లోడ్ చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 7వ తేదీ వరకు క్విజ్, వక్తృత్వ, తదితరమైన 15 రకాల పోటీలు నిర్వహించాలన్నారు. 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు. విజేతలైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో జయప్రదంగా నిర్వహించాల న్నారు. క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ఉంటాయన్నారు. అనుమానం ఉన్న వారంతా పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. అదే క్రమంలో మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు బాపట్ల జిల్లాలో నమోదు కాలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ పార్కులో చిత్రాల ప్రదర్శన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

గత నెలలో ప్రారంభించిన రంగుల సమ్మర్ క్యాంపులో డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ కూచిపూడి, హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు సోమవారం స్థానిక గాంధీ పార్క్‌లో వారు చిత్రించిన చిత్రాలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. వారితోపాటు విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు పార్కులో వచ్చి వీక్షించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థులకు ప్రజెంటేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. నెలలోనే విద్యార్థులకు ఇంత నైపుణ్యత ఇచ్చిన రంగులు సంధ్యని పలువురు అభినందించారు. ఇలాంటి కళలను ప్రోత్సహిస్తున్న సంధ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెళ్ళ అరుణ,నాగజ్యోతి రాధా, తదితరులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్‌లో రేషన్ షాపు ప్రారంభం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

సోమవారం ఉదయం.7.30 గంటలకు ఒంగోలు నగరంలోని 21 డివిజన్‌లో ఉన్న రేషన్‌షాప్‌ను ప్రారంభించారు. రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, గౌరవ పిడిసి సి చైర్మన్ సీతారామయ్య, తహసీల్దార్ మధుసూదన్, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

శాంతి భద్రతలకు, శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించేలా అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదని ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు హెచ్చరించారు. నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయ్ కృష్ణ, పోలీస్ అధికారులు ఒంగోలు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న చెడు నడత కలిగిన వ్యక్తులు, పాత నేరస్థులు, షీటర్లకు వారి ఇళ్ల వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీస్ అధికారులు షీటర్ల యొక్క యొక్క జీవనాధారం, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి మీద షీట్ ఉన్నప్పుడు దాని ప్రభావం తనపై, కుటుంబపై కూడా ఉంటుందని, ఈ చెడునడత కలిగిన ఇమేజ్ నుండి బయటపడాలని, సత్ప్రవర్తన ఒక్కటే మార్గమని, అందరితో కలసిపోయి మంచిగా జీవనం సాగించాలన్నారు. షీటర్లు వ్యవహార శైలి మార్చుకోకపోయినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# మౌనిక స్టూడియో 30వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

### మౌనిక స్టూడియోలో నూతన మినీ ప్రింటింగ్ మిషన్ ప్రారంభం

### ఘనంగా స్వాగతం పలికిన నిర్వాహకులు









(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 2)

కందుకూరు పట్టణంలో పామూరు రోడ్డు నందు ఉన్న మౌనిక స్టూడియో, ఫ్లెక్స్ ప్రింటింగ్ 30వ వార్షికోత్సవంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మౌనిక స్టూడియో పక్కనే ఉన్న శ్రీ కోదండ రామాలయం నందు జరిగిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు.. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మౌనిక స్టూడియోలో నూతన మినీ ప్రింటింగ్ మిషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు, స్టూడియో వారు ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే కట్ చేసి యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు ప్రజలందరి ఆదరాభిమానాలతో 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా ఖాతాదారులకు మంచి సేవలందిస్తూ, వారి ఆదరాభిమానాలు చూరగొంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్టూడియో యజమాని అశోక్ ను వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి నిర్వాహకులు మౌనిక స్టూడియో యజమాని ద్రోణాదుల అశోక్ ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ధామల్లేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నార్నె రోశయ్య, జనిగర్ల నాగరాజు, ఉన్నం లక్ష్మీనరసింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసులు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్, విపిజి సుకుమార్ గుప్తా, చక్కా కేశవ, తెలుగు మహిళలు కల్లూరు శైలజ, మన్నం శైలజ, అల్లం సుమతి, కంసాని మయూరి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడటం వలన కలిగే నష్టాలపై అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఒంగోలు రైల్వే స్టేషన్ నందు జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ముందుగా ప్లాస్టిక్ వాడటం వలన కలిగే నష్టాలు గురించి నాలుగు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వాడకూడనివి, వాడాల్సినవి వ్యర్థాలను రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ ప్లాటుఫామ్ మీద ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో భాగంగా కళాజాతర బృందం ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని కావున ప్రజలందరూ పర్యావరణ హిత ప్రత్యామ్నాయ వస్తువులు వాడాలని చేసిన వీధి నాటిక ప్రయాణికులను ఆలోచింపచేసింది. అనంతరం ఒకటో నెంబర్ ప్లాటుఫామ్ పై రైల్వే శాఖ వారి సహకారంతో ర్యాలీ నిర్వహించి రైల్వే స్టేషన్ ముందు గల పార్క్ నందు 10 జీవవైవిద్యానికి సంబంధించిన మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాఘవరెడ్డి, సిబ్బంది రైల్వే శాఖ హెల్త్ ఇన్స్పెక్టర్ నంద కిషోర్ గారు మరియు సిబ్బంది, ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శరణం చంద్రరెడ్డి, ప్రయాణికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్ గారు మాట్లాడుతూ భూతాపం పెరగటానికి ప్రధాన కారణం ప్లాస్టిక్ కవర్ అని ప్లాస్టిక్ కవర్ బదులు గుడ్డ సంచులు వాడాలని వాడాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగ ప్రయాణికులు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించమని, గుడ్డ సంచులు, జానప నారా సంచులు వాడతామని సంతకాలను సేకరించారు.












# కనిగిరి ఆర్టీసీ డిపోని సందర్శించిన జోనల్ చైర్మన్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 2)

కనిగిరి ఆర్టీసీ డిపోను సోమవారం ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించారు.అందులో భాగంగా గ్యారేజ్‌ని సందర్శించి బస్సులు తిరిగే ప్రాంతంలో సీసీ ఏర్పాటుకు ప్రపోజల్ పంపిస్తే రవాణా శాఖ మంత్రితో మాట్లాడి నిధులు వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. ప్రయాణికులకు, సిబ్బందికి అందిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. డిపో ప్రాంగణం పరిధిలోని పరిసరాల శుభ్రతను పరిశీలించారు.ప్రయాణికులతో ఆర్ టి సి అందిస్తున్న సేవలను గురించి మాట్లాడి వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరిగింది.డిపో ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్లు లను పరిశీలించి స్వచ్ఛ భరత్ టాయిలెట్లకు మున్సిపాలిటీ నుండి వాటర్ వచ్చే విధంగా మున్సిపాలిటీ వారు చర్యలు తీసుకొనే విధంగా చూస్తామన్నారు. డిపో అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించాలని, పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం డిపోలోని ఉద్యోగ సంఘాలు జోనల్ చైర్మన్ ను గౌరవప్రదంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తో పాటు సిబ్బంది, కూటమి నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# విజయవంతంగా ముగిసిన స్వరనీరాజన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 2)

గానగంధర్వుడుడాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం 79 వ జయంతిని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఆదివారం రాత్రి నిర్వహించిన "స్వరనీరాజనం" తెలుగు సినిమా పాటల పోటీలకు జనం పోటెత్తారు. ఆదివారం ఉదయం నుండి జరిగిన ఎంపికకు జిల్లా స్థాయిలో ఇప్పటి వరకూ ఎన్నడూ లేని విధంగా వివిధ ప్రాంతాల నుండి 150 మంది గాయనీ గాయకులు పాల్గొన్నారు.ఈ ఎంపిక ప్రక్రియ ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఎంపికైన వారితో అనంతరం రెండు గంటల విరామం తర్వాత పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలు సోమవారం తెల్లవారుజాము మూడు గంటల వరకు కొనసాగాయి.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ముటుకుల కమలాసన్ ప్రారంభించి కొనసాగించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో మొట్టమొదటిగా డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విచ్చేసిన గాయనీ గాయకులందరికీ ఆయన కళా పరిషత్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పాటల పోటీల కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతి 10000 వేల రూపాయలను విజయవాడకు చెందిన ఎమ్మెస్ శివ బాబు, ద్వితీయ బహుమతి 7000 రూపాయలను వి ఆనందరావు, తృతీయ బహుమతి 5000 రూపాయలను కెయం నాయుడు, నాలుగవ బహుమతి 4000 రూపాయలను బి. కోటేశ్వరరావు, ఐదవ బహుమతి 3000 రూపాయలను వేజెండ్లకు చెందిన వెంకటేశ్వర్లు గెలుపొందారు. వారితో పాటుగా మరో 35 మంది గాయనీ గాయకులకు వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అంతేకాకుండా లక్కీ డ్రా ద్వారా పది మంది మహిళలకు వెయ్యి రూపాయల ఖరీదు చేసే చీరలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి,ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులకు కళా పరిషత్ తరఫున జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ మాచర్లలో మునుపెన్నడూ లేని విధంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం కళా పరిషత్ పేరుతో నిర్వహించిన "స్వరనీరాజనం" పాటల పోటీలకు విశేష స్పందన లభించిందని అన్నారు. ఎప్పుడూ కక్షలు కార్పణ్యాలతో ఉండే పల్నాడు ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఆనందింప చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తిని, ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు, కోశాధికారి పఠాన్ జాన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పులుసు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు బాహాటం శేషగిరి రాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యవర్గ సభ్యులు కాశిబోయిన శివశంకర్,గట్ల కోటిరెడ్డిలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమానికి ప్రత్తిగొడుపు నరసరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ జర్నలిస్ట్ ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాధరణి మురళి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. కార్యక్రమం ఆద్యంతం ఆయన పాటల పోటీలను తిలకించి ఆనందించారు.ఈ కార్యక్రమంలో చుండూరు వెంకటేశ్వర్లు, కుర్రి శాయిమార్కొండా రెడ్డిలు కూడ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, కృష్ణవేణి జూనియర్ కాలేజ్, ఎస్ వి ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ యనమదల వెంకటరామయ్య, ఆక్స్ఫర్డ్ స్కూల్స్ మాజీ ప్రిన్సిపల్ సైకాలజిస్ట్ ఎంబిఎస్ కోటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు తోపాటు పట్టణంలోని లైన్స్ క్లబ్ రోటరీ క్లబ్ న్యాయవాదులు, డాక్టర్లు, పుర ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పోటీలకు హైదరాబాదుకు చెందిన రాజగోపాల్, కళ్యాణి, విశ్వేశ్వరరావు, గొట్టిపాటి రామారావు లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.




## పాత కక్షల నేపథ్యంలో మాజీ హోం గార్డ్ పై దాడి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 2)

స్థానిక 17వ వార్డు ఎరుకల కాలనీలో పాత కక్షల నేపద్యంలో మాజీ హోంగార్డుపై దాడి చేసి తీవ్రంగా గాయపరీ చిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. మానుపాటి వెంకట కోటయ్య మాజీ హోంగార్డు. 2006 లో ఉద్యోగం నుండి పోలీసు అధికారులు తీసివేశారు. మానుపాటి భీమయ్య వెంకటేశ్వర్లు అను ఇద్దరు మద్యం తాగి ఒకే వద్ద పడుకొని ఉండగా మానుపాటి శ్రీనాథ్ వచ్చి గొడవపడినాడు, భీమయ్య అడ్డు చెప్పి అక్కడ నుంచి పంపించినాడు. మరల అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వెంకట కోటయ్యను శ్రీనాథ్ వచ్చి కర్ర తీసుకొని విచక్షణ రహితంగా తల మీద ఒంటిమీద కర్రతో దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలైన వెంకట కోటయ్యను మాచర్ల ప్రభుత్వ వైద్యాలలో ప్రథమ చికిత్స జరిపి మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ప్రభుత్వ వైద్య శాల కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు పోలీసులు తెలిపారు.

## పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి

### సీపీఐ, కాంగ్రెస్ డిమాండ్




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 2)

అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు స్పందించకపోవడం దారుణమని, ఇప్పటికైనా స్థలాలు మంజూరు చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె కాశిం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అర్హులందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా నివాస స్థలాలు మంజూరు చేస్తామని ప్రకటించిన ఎన్డీఏ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని విమర్శించారు. పట్టణంలో వేలాది మంది కార్మికులు నివాసాలు లేక మరోవైపు వేలకు వేలు అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాసరయ్య అందోళన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం మాట్లాడుతూ నివాస స్థలాల కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. పట్టణంలో రెండు సెంట్లు, రూరల్ ఏరియాలో మూడు సెంట్లు చొప్పున నివాస స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో మరోవైపు చాలిచాలని వేతనాలతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుసేన్, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నాగర్ వలి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రెహనా భాను, సీపీఐ నాయకులు దుప్పట్ల కాశయ్య, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు ఎస్కె నాగూరువలి, ఏఐటీయూసీ నాయకులు కేశవరావులు పాల్గొన్నారు.

## 4 నుంచి శ్రీగిరి బ్రహ్మోత్సవాలు

### శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

మరో దివ్య తిరుమలగా పేరొందిన ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలను జూన్ 4 నుండి 8వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి వెల్లడించారు. శ్రీగిరిలో ఏర్పాటైన బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల వివరాలు తెలిపారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి.. ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్తేశ్వరానంద భారతీ స్వామి వారల దివ్య ఆశీస్సులతో.. పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా జరుగుతాయని పేర్కొన్నారు.

**కార్యక్రమాల వివరాలు :**4వ తేదీ బుధవారం సాయంత్రం శ్రీగిరి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. విష్వక్సేన పూజ, మేదినీ పూజ, పుణ్యాహవాచనం మృత్సంగ్రహణం, వాస్తు హోమం, ధ్వజదండ, ధ్వజపట గరుడ ప్రతిష్ఠ జరుగుతాయి. 5వ తేదీ గురువారం ఉదయం రక్షాబంధనం, భేరీ పూజ, ధ్వజారోహణం, విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం కుంభపూజ, బలిహోమం, శ్రీవారికి హను మంత వాహన సేవ సందర్భంగా పొన్నూరు వెంకట శ్రీనివాసులుచే ప్రహ్లాద చరిత్ర ఉపన్యాసం జరుగుతాయి. 6వ తేదీ శుక్ర వారం సాయంత్రం 6.30 లకు శ్రీవారికి ఊంజల సేవ నిర్వహిస్తారు. శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ చే గాత్ర కచేరీ జరుగుతుంది. 7వ తేదీ శని వారం ఉదయం శ్రీవారికి చక్ర స్నానం,.సాయంత్రం 6.30 లకు శ్రీవారికి శేష వాహన సేవ..హైదారాబాద్ కు చెందిన రింద శరణ్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరుగుతాయి. 8వ తేదీ ఆదివారం ఉదయం 9.30 లకు శ్రీవారి కల్యాణం, సాయంత్రం 6 గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం, వాసవీ భజన మండలి టిటిడి దాస సాహిత్య ప్రాజెక్ట్ కళాకారులచే కోలాట ప్రదర్శన జరుగుతాయన్నారు. బ్రహ్మాండ నాయకుడైన శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే వివిధ ఆర్జిత సేవలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం లో శ్రీగిరి దేవస్థానం వేద పండితులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 2)

ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 సందర్భంగా, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు వారు సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్‌తో సమన్వయంతో ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలు, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై అవగాహన సదస్సును టంగుటూరు టోల్ ప్లాజా వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరిచేత హరిత ప్రమాణం చేయించారు. అనంతరం సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్ వారి ప్రాంగణంలో మొక్కలను నాటించారు. అనంతరం జాతీయ రహదారి -16 వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాల డంప్‌లను సేకరించి టంగుటూరు గ్రామా వ్యర్థ నిర్వహణ కేంద్రం వద్ద అందచేశారు. ఈ కార్యక్రంలో పర్యావరణ ఇంజనీర్ జి రాఘవరెడ్డి, వీరభద్రచారి వాలంటీర్ ఎన్విరోనెంటల్ ఆర్గనైజషన్, కే. శివకుమార్, జయరాం అమరబాబు, ప్రాజెక్ట్ హెడ్స్, సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్, దేవి సిఫుడ్స్ సిబ్బంది, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది పాల్గొన్నారు.

## సరైన పత్రాలు లేని వాహదారులకు జరిమానా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

సోమవారం సాయంత్రం ఒంగోలులోని గద్దలగుంటలో వన్‌టౌన్ సిఐ నాగరాజు తన సిబ్బందితో త్రిబుల్ రైడ్, లైసెన్స్ లేకుండా, బండికి సంబంధించిన కాగితాలు లేకుండా, పెద్ద పెద్ద సైలెన్సర్లతో తో శబ్దాలు చేసుకుంటూ వాహనాలు నడిపే వాహనదారులను ఆపి సరైన పత్రాలు ఉన్నాయా లేవా అని పరిశీలించి, లేని వారికి ఫైన్ వేశారు. రోడ్లపై అల్లరి చిల్లరగా తిరుగుతూ ఉండే యువకులకు ఈవ్ టీజింగ్, సింగిల్ లాటరీ పై కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులకు పరుగు పందెం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 2)

ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా సోమవారం విద్యార్థులతో ముందుగా నీతి కథలు చదివించి అనంతరం పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలికితీసే క్రమంలో వారికి, పరుగు పందెం నిర్వహించారు. అనంతరం పిల్లలకు స్నాక్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో 29 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథాలయ పాలకుడు డి. కోటేశ్వరరావు తెలిపారు. గేమ్స్ ఫ్యాకల్టీ యాక్టివిటీస్‌లో డి రమాదేవి పాల్గొన్నారు.

# 12 గంటల వ్యవధిలోనే చోరీ సొత్తు రికవరీ

## చాకచక్యంగా వ్యవహరించిన ఒంగోలు రూరల్ పోలీసులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

చోరీ చేసిన సొత్తు 12 గంటల వ్యవధిలోని రికవరీ చేసిన సంఘటన సంతనూతలపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కేసు వివరాల లోకి వెళితే... ముద్దాయి తాళ్లూరు మండలం, శివరాంపురం గ్రామానికి చెందిన పొదిలి బ్రహ్మయ్య సన్ఆఫ్ చలమయ్య, వయస్సు 29 సంవత్సరాలు అను అతను కొంతకాలం నుంచి ఆటో సరిగా నడపకపోవడంతో ఆటో కిస్తిలు కట్టడానికి కూడా డబ్బులు లేక అలాగే మద్యం,బెట్టింగులకు అలవాటు పడి అప్పులు చేసి వాటిని తీర్చలేక ఇబ్బంది పడుతూ, తన ఆర్థిక ఇబ్బందులు పోవాలి అంటే దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ముందుగా తన మామ ఇంటిలో ఉన్న బంగారం దొంగిలించి అమ్ముకొని వచ్చిన డబ్బులతో తన అప్పులు, సమస్యలు తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. తేదీ 31.05.2025న రాత్రి తన మామ వేరే గ్రామానికి వెళ్లిన సమయంలో బీరువాని పగులగొట్టి, దానిలో గల బంగారు వస్తువులు దొంగిలించాడు. సంతనూతలపాడు గ్రామంలోని రజక బజార్‌కి చెందిన నీలం మోహన్ అనునతని ఇంటిలో తేదీ 31.05.2025న రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటిలో ఉన్న బీరువాలో గల 10 గ్రాముల బంగారు బ్రాస్లెట్ 1, 4 గ్రాముల బంగారు ఉంగరం 1, 6 గ్రాముల బంగారు బుట్ట కమ్మలు ఒక జత, 4 గ్రాముల బంగారు కమ్మలు ఒక జత, ఒక గ్రాము బరువు గల చిన్న ఉంగరాలు-4 దొంగిలించినట్లుగా ఇచ్చిన రిపోర్ట్ మేరకు సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



కేసు ఛేదించిన విధానం

ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు ఆద్వర్యంలో సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ కుమార్ , సిబ్బంది, ఫింగర్ ప్రింట్స్, టెక్నికల్ సాక్ష్యాలు సేకరించి, దాని మేరకు తేదీ 02.06.2025 మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో సంతనూతలపాడు గ్రామ బస్టాండ్ వద్ద ఒంగోలుకి వెళ్తున్న ముద్దాయిని పట్టుకుని, విచారించగా ముద్దాయి తాను చేసిన దొంగతనం గురించి చెప్పినట్లుగా తెలిపారు. ఈ కేసులో ముద్దాయిని అరెస్ట్ చేసిన సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ కుమార్, వారి సిబ్బంది కానిస్టేబుల్ నారాయణరెడ్డి, కానిస్టేబుల్ నాగార్జునలను, అలాగే ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబుని ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

# బొప్పాయి తోట ధ్వంసం





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 2)

కొండపి మండలం పెట్లూరు గ్రామానికి చెందిన కొల్లూరి చంద్రమౌళికి చెందిన బొప్పాయి చెట్లను శనివారం రాత్రి గుత్తి తెలియని వ్యక్తి నరికి వేశారని బాధితుడు తెలిపారు. చంద్రమౌళికి చెందిన సర్వేనెంబర్ 49/1 బీలో 4.63 ఎకరాల పొలంలో బొప్పాయి పంట సాగు చేస్తుండగా చెట్లను నరికి వేశారని బాధితుడు తెలిపాడు. సుమారుగా 20 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని కొండపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎవరు ధ్వంసం చేశారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది . బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మండలంలోని పెట్లూరు బొప్పాయి తోటను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైసీపీ మండల అధ్యక్షుడు బచ్చల కోటేశ్వరరావు కోరారు. ఆదివారం సాయంత్రం పెట్లూరు గ్రామంలో దెబ్బతిన్న బొప్పాయి తోటలను పరిశీలించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# జనపనార సంచులు, గుడ్డ సంచులు వాడాలి






(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 2)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ఒంగోలు వారు జూన్ 5 పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్ కవర్లు వాడకుండా జనపనార సంచులు కాని, గుడ్డ సంచులు వాడాలని కాలుష్యం మండలి వారు ఉచితంగా పంపిణి చేస్తున్న జనపనార సంచులను ప్రదర్శించారు. అలాగే సింగిల్ ప్లాస్టిక్ వాడకం వలన నష్టాలు గురించి ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగంపై వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను జిల్లా వ్యాప్తంగా వాడ వద్దని వాటి బదులు గుడ్డ సంచులు గాని జనపనార సంచులు గాని వాడి పర్యావరణానికి మేలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు రాఘవరెడ్డి, ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శరణం చంద్రరెడ్డి, వాలంటీర్ ఎన్విరోనెంటల్ ఆర్గనైజేషన్ నుంచి వీరభద్రచారి, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐటీలలోకి ప్రవేశాలకు నిర్వహించే పరీక్షలో శ్రీ ప్రతిభ విద్యార్ధి రాణింపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 2)

సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్ష ఫలితాల్లో శ్రీ ప్రతిభ విద్యార్ధి కాటూరి హరినాథ్ (256040231) ఆల్ ఇండియా 994 (ఎస్సీ కేటగిరి) ర్యాంకు సాధించినాడు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సి.ఇ.ఒ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్, విద్యార్థికి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# ఇండో సోలార్ భారీ పరిశ్రమకు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలి

## 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 2)

ఇండో సోలార్ భారీ పరిశ్రమకు మార్చి నెల 25వ తేదీన ప్రభుత్వం కర్రేడు భూములను భూ సేకరణ చేసేందుకు 43వ జీవోను జారీ చేసినందున ప్రభుత్వం వెంటనే జీవో ఉపసంహరించుకోవాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు లేనిపక్షంలో ప్రజలు తీవ్ర ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని ప్రాణాలైనా ఇస్తాం కానీ సెంటు భూమిని మాత్రం పరిశ్రమలకు ఇచ్చే ప్రసక్తే లేదని బలవంతంగా తీసుకోవాలని ప్రయత్నం చేస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని శ్రీనివాసులు తెలిపారు. సోలార్ పరిశ్రమను ఏర్పాటు చేసేటువంటి వ్యక్తి పరిశ్రమ పేరుతో ప్రజల భూములను లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాడని, ఇతని పేరు పై ఉండే కంపెనీలన్నీ కూడా బోగస్ కంపెనీ లేనని ఇలాంటి వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి దర్యాప్తు జరిపించాలని బోగస్ కంపెనీల పేరుతో ప్రభుత్వ ప్రజల సొమ్మును దోసుకున్నటువంటి వ్యక్తిని అలాంటి వ్యక్తికి వేల ఎకరాలను ప్రభుత్వం కేటాయించే ప్రయత్నం చేయటం దుర్మార్గమని శ్రీనివాసులు అన్నాడు. పది రోజులలో 43వ జీవోను ఉపసంహరించుకోకపోతే ప్రజలు రోడ్డు ఎక్కవలసి వస్తుందని అలాంటి పరిస్థితిని ప్రజలకు కల్పించవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. కొన్ని వేల ఎకరాలు నిరుపయోగంగా దొనకొండ ఏరియాలో ఉండగా సారవంతమైన భూముల జోలికి రావటం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై సముద్ర తీర ప్రాంతాన్ని పరిశ్రమల క్యారిడారిగా తయారు చేసేందుకు భారీ కుట్ర పన్నుతున్నారని, అలాంటి కుట్రలను సముద్ర తీర ప్రాంత ప్రజలు ఐక్యమత్యంతో ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నారని శ్రీనివాసులు తెలిపారు.

# కనిగిరి స్నేహహస్తం ఆధ్వర్యంలో భోజనం వసతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 2)

సోమవారం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు వారి బంధువులకు, యాచకులకు, మతిస్థిమితం లేని వారికి స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన వసతిని కల్పించారు. స్నేహహస్తం అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం, వారంలో ఇంకొక రోజు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణీ మహిళలకు, (డయాలసిస్) కిడ్నీ వ్యాధి బాధితులకు, పేదలకు మా వంతు సహకారం అందిస్తామని, పేదల ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని ఇటువంటి సేకార్యక్రమాలకు ఎల్లప్పుడు మా స్నేహ హస్తం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శంకర్, మిత్రుడు గోపిశెట్టి బాల చెన్నారావు, పేరు వారి పల్లి సర్పంచ్ వెంకటయ్య స్నేహ హస్తం సభ్యులు మోహన్ కుమార్, బేబి రాజ్, ఖాసీం పీరా, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ గా షేక్ మదార్ సాహెబ్ ఏకగ్రీవం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 2)

మాచర్ల మున్సిపల్ పూర్తిస్థాయి అధికారిక చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలానే వైస్ చైర్మన్ గా 10వ వార్డు కౌన్సిలర్ యర్రాకుల సిద్దమ్మ ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎన్నికను గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ లు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించారు. అనంతరం ఎన్నికకాబడిన చైర్మన్, వైస్ చైర్మన్ లతో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు పదవీ బాధ్యత ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం కూటమి పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో వచ్చి మదార్ ను ఘనంగా సన్మానించి, అభినందించారు.

### ఎమ్మెల్యే జూలకంటికి రుణపడి ఉంటాం మదార్ సాహెబ్

ఎన్నికల హామీలో భాగంగా మైనార్టీ వర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ.మాచర్ల పట్టణానికి ఎంతో ఉన్నతమైన పదవిని అందించి, మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి సదా రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు పాటుపడతామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న జూలకంటి ఆశయాలకు అనుగుణంగా అందరం కష్టపడి. పార్టీకి, పదవులకు మంచి పేరు తీసుకొస్తామని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com